ప్రజాశక్తి
5
ఆదివారం 7 డిసెంబర్ 2025
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు :గంజాయి మాఫియా, అరాచకశక్తుల చేతిలో అత్యంత కిరాతకంగా హత్యకు గురైన ప్రజానాట్యమండలి కళాకారుడు, రూరల్ కార్యదర్శి, సిపిఎం సభ్యులు కె.పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఎస్సి,ఎస్టి చట్టాన్ని అనుసరించి పరిహారం, ఇంటి స్థలం, పొలం ఇవ్వాలి. ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. శనివారం ఆర్డిటి కాలనీలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కె పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కన్వీనర్ కే.సి పెంచలయ్య కో- కన్వీనర్లు కుడుముల సుబ్బారావు, కొప్పాల రఘు వారి బృందంతో కలిసి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు చెంబేటి ఉష, శేషం సుదర్శన్, మానికల మురళి, ఇందిరమ్మ, ఎల్లంపల్లి రమేష్ ఉన్నారు.



నది కాదది..వరి పొలాలే..!

"దిత్వా" తుపాన్ ప్రభావంతో జిల్లాలో వరి పొలాలు నదులను తలపిస్తున్నాయి..ఎటు వైపు చూసిన రైతులకు కన్నీరే మిగుల్చుతోంది. కండలేరు ప్రాజెక్టు పొంగి పొర్లడంతో ఆ నీరు పంట పొలాల్లో పడింది...సుమారు 16వేల ఎకరాల్లో నారు, నాట్లు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనా తయారుచేసినా, మరింత లోతుగా పరిశీలన చేస్తున్నారు.విత్తనాలు కూడా అందుబాటులో లేక పోవడంతో రైతులకు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు సరఫరా చేస్తే కోలుకునే పరిస్థితులు కనిపించడం లేదు.. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నియోజకవర్గంలో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా యూరియా సరఫరా చేయాలని అందుకు సంబంధించి ఎక్కడా ఇబ్బందులు సృష్టించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- ○సర్వేపల్లిలో రైతుల కన్నీళ్లు
- ○అధికారుల అంచనా తయారీ
- ○యూరియాపై కలెక్టర్ సీరియస్

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

దిత్వా తుపాన్ రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. ఐదు రోజులు కురిసిన భారీ వర్షాలకు సర్వేపల్లితోపాటు, పలు ప్రాంతాల్లో వరి నారు, నాట్లు దెబ్బతిన్నాయి. ఇందులో సర్వేపల్లి నియోజకవర్గంలో మనుబోలు, పొదలకూరు, వెంకటాచలం, మండలాలున్నాయి. శనివారం ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కొలనకుదురులో నీటమునిగిన వరినాట్లు, నారుమడులను పరిశీలించడంతో పాటు జలదిగ్బంధంలో ఉన్న ఎస్‌టి కాలనీని పరిశీలించారు. ఇక్కడ భారీ వరదలకు ప్రధాన కారణంగా కండలేరులో ప్రవాహమే. స్పిల్ వే గేట్లు వద్ద నుంచి కృష్ణపట్నం వరకు ఇబ్బందులు కనిపించాయి. ఇక్కడ పూడిక తీయకపోవడంతో కాలువ వెడల్పులేకపోవడంతో నీరు పొలాలపై పడ్డాయి. అడ్డంకులు ఏర్పడ్డాయి. లస్కర్లకు జీతాలు ఇవ్వకపోవడం, ప్రణాళిక లేకుండా వంతెనల నిర్మాణం, వంటి సమస్యలతో పొలాలు నదులను తలపిస్తున్నాయి.. తిరుమలమ్మ పాళెం ప్రజల ఇళ్లలోకి నీరు చేరడంతోపాటు, పొలాలు నీట మునిగాయి. తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు మండలా ల్లోని అనేక గ్రామాలు సముద్రాలను తలపిస్తున్నాయి జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో నాట్లు, నార్లు దెబ్బతిన్నాయి హైవే నుంచి కొలనకుదురు వెళ్లే మార్గాన్ని వరద ముంచెత్తి రాకపోకలు నిలిచిపోయాయి వెంకన్నపాళెం, బద్దెవోలు, పిడూరుపాళెం, కట్టువపల్లి, కొలనకుదురు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 3.2 కిలోమీటర్ నుంచి 5వ కిలోమీటర్ వరకు రోడ్డు ఎత్తును పెంచకపోతే భవిష్యత్తులోనూ సమస్యలు తప్పవని నాయకులు ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ముత్తుకూరు, చిల్లకూరు మండలాల మధ్య రాకపోకల కోసం కండలేరుపై కృష్ణపట్నం పోర్టు కోసం అప్పట్లో నవయుగ కంపెనీ కట్టిన బ్రిడ్జి కారణంగానూ నీటిపారుదలకు ఆటంకం ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. కండలేరులో ప్రవాహం సాఫీగా సాగక ఊళ్లకు ఊళ్లు జలమయమై మనుషుల ప్రాణాలకే ముప్పు ఏర్పడింది. కండలేరు పూడిక తీయకపోతే రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉంది.

నీటితో నిండిన పొలాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

నదిని తలపిస్తోన్న పొలాలు

యూరియాపై కలెక్టర్ సీరియస్..

జిల్లాలో రైతుల అవసరాల మేరకు యూరియాను సరఫరా చేయాలని, యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హిమాన్షు శుక్ల హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని ఎంపిడిఒలు, తహశీల్దార్లు, వ్యవసాయశాఖ అధికారులతో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణితో కలిసి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యూరియా పంపిణీలో ఎవరైనా సరే అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సేవాకేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీల ద్వారా అవసరమైన యూరియాను రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. బహిరంగ మార్కెట్లోని ఏజెన్సీల్లో అదనంగా యూరియా నిల్వలు చేయడం, అధిక ధరలకు విక్రయించినట్లు గుర్తిస్తే కేసుల నమోదు చేస్తామన్నారు. విజిలెన్స్, ఇంటిలిజెన్స్ అధికారులు నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయఅధికారులు, తహశీల్దార్లు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు, పురుగుమందులు అన్నింటిని సకాలంలో అందించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

అధికారులకు ఆదేశాలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

గంజాయి ముఠాను శిక్షించాలి

ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు :

జిల్లాలో ఇటీవల చోటు చేసుకుంటున్న పలు హత్యలకు మూలకారణం గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలేనని వాటిని నివారించాలంటే వాటిని విక్రయిస్తున్న గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. శనివారం నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి వాడకం-సమాజంపై ప్రభావం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ బీ అధ్యక్షత వహించి మాట్లాడారు.జిల్లాలో పెట్రేగిపోతున్న గంజాయి డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ చొప్ప రవీంద్ర బాబు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న మాఫియా, సభ్యులను పోలీసులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల కలిగే అనర్థాలను వివరించి కాలనీలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చూసి ఓర్వలేని గంజాయి మాఫియా సభ్యులు అతికిరాతకంగా హత్య చేయడం దుర్మార్గమన్నారు. ఈ హత్యకు పాల్పడిన, పెంచలయ్యను చంపినటువంటి డ్రగ్స్ గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు.ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్‌బీ మాట్లాడారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య మాట్లాడుతూ గంజాయిని పూర్తిగా నిర్మూలం చేసేందుకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. మహిళా మండలి నాయకురాలు వినోదమ్మ మాట్లాడుతూ ఈ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ సోమవారం కలెక్టర్‌ని కలిసి జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత ప్రాంతంగా తయారు చేయాలని కోరనున్నట్లు తెలిపారు. మహిళా నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు బీపీ నరసింహ ,ఎంవి రమణ ,యూత్ కాంగ్రెస్ నాయకులు సంజయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం నరేంద్ర,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జి.శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్ బీ

గంజాయి మాఫియాను అరికట్టాలని తీర్మానం

ఇంకా పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడారు. ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య తన పాటలతో ఆర్డిటి కాలనీలో యువతను చైతన్య పరిచారన్నారు.యువత వ్యసనాల నుంచి బయటికి రావాలని తపన పడేవారన్నారు. పోలీసు అధికారుల సహకారంతో అవగాహన సదస్సులు నిర్వహించారన్నారు. ఇది ఓర్వలేని గంజాయి మాఫియా దారుణంగా హత్య చేయించిందన్నారు. పెంచలయ్యను చంపినటువంటి డ్రగ్స్ గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానించారు.

వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - ఉలవపాడు :సౌత్ జోన్ వాలీబాల్ పోటీలకు ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన కుమ్మరి గణేష్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్. సుధారాణి తెలిపారు. ఆవిద్యార్థికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి , పిడి ప్రదీప్,అధ్యాపక, అధ్యాపకేతర బందం,విద్యార్థులు కొమరి గణేష్ కు అభినందనలు తెలిపారు

వంతెనకు మరమ్మతులు చేయరూ..

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం నుంచి గూడూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో కైవల్య నదిపై వంతెన ఉంది ఇది రాకపోకలకు ప్రధాన రహదారి ఈ నదిపై ఉన్న వంతెనపైన నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. 12 ఏళ్ల కిందట నిర్మించిన వంతెనపై గుంత ఏర్పడి కమ్ములు బయటపడటంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు సంబంధిత అధికారులు స్పందించి మరమమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ప్రహరీ నిర్మించాలి..

ప్రజాశక్తి -సైదాపురం :మండలంలోని తోచం గ్రామంలో కొన్నేళ్ల కిందట అంగన్‌వాడీ భవనం నిర్మించినా నేటికీ ప్రహరీ నిర్మించలేదు. ప్రాంగణంలో నిత్యం కుక్కలు, పందులు, ఆవులు, విష సర్పాలు, కోతుల బెడద అధికంగా ఉండడంతో అవి ఎక్కడ చిన్నారులపై దాడి చేస్తాయోనని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. అంగనవాడిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ప్రైవేట్ వ్యక్తుల చేత కర్రతమ్మ తడికలు కట్టించి అంగన్‌వాడీ కేంద్రంచుట్టూ రక్షణగా ఏర్పాటు చేసుకున్నారు ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి ప్రహరీ, మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతున్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పరిషత్ అభివద్ధి కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు సమావేశాన్ని నిర్వహించారు. స్వమిత్వ, హౌస్ టాక్స్,నాన్ టాక్స్, సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్,సర్వేలు కి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి - లింగసముద్రం :మండలంలోని మొగిలిచర్ల గ్రామ సచివాలయాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, సిబ్బంది డ్యూటీలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చిన అర్జీలు, వాటి వివరాలను పరిశీలించారు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :విశాఖలో జరగనున్న సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణ మ్మ, నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి మారుబోయిన రాజాలు పిలుపునిచ్చారు. మండలంలోని ముంగల దొరువు గ్రామంలో మా స్ క్యాంపెయిన్ ద్వారా మహాసభల జయప్రదానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ శనివారం కరపత్రాలు ఇచ్చి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ, రాజా మాట్లాడారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. మధుసూదనమ్మ, ఆశా వర్కర్లు వజ్రమ్మ, విజయమ్మ, హేమ, కందిపాటి రమణమ్మ, అజ్మ, సౌజన్య, మోచర్ల, రాధయ్య, చింతా రామసుబ్బయ్య, జానకి ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని మేదరమెట్లపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించబోయే పంచాయతీ కార్యాలయ భవనానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం శంకుస్థాపన చేశారు. 32 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారు.ఎంఎల్ఎ నాగేశ్వర రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పల్లె సీమల్లో అభివద్ధి జోరుగా సాగుతుందని చెప్పారు.గత వైసిపి హయాంలో గ్రామాల పరిస్థితి దారుణంగా ఉండేదని కనీసం తట్ట మట్టి కూడా పోసిన పాపాన పోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు విడుదల చేయగా, గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం, ఇతర అభివద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం,ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు పంచాయతిరాజ్ డి.ఈ చంద్రమౌళి,ఎన్ఆర్జిఎస్ ఇన్చార్జి ఏపిడి బాబురావు పంచాయతీరాజ్ ఏఈ శ్రీరామ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కూరపాటి భాస్కరరావు,గ్రామ సర్పంచ్ మాధవి,పార్టీ నాయకులు శ్రీనివాసులు ఉన్నారు.

ఎంఎల్ఎకు సన్మానం

మండలంలోని మేదరమెట్లపాలెం గ్రామంలో 32 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు నాగేశ్వరరావుకి గ్రామ సర్పంచ్ కూరపాటి మాధవి, కూరపాటి శ్రీని వాసులు దంపతులు ఘన స్వాగతం పలికారు. పూలమాలవేసి సత్కరించారు.

గుండె వ్యాధులపై అప్రమత్తం..

ప్రజాశక్తి- నెల్లూరు :గుండె సంబంధీత సమస్యలతో భాదపడే వారి సంఖ్య పెరిగిపోతుందని,ఈ మౌన ఆరోగ్య సంక్షోభాన్ని అరికట్టాలంటే, శరీరం పంపే చిన్న సంకేతాలను సీరియస్‌గా తీసుకోవాలని మెడికవర్ హాస్పిటల్స్ గుండె నిపుణులు డాక్టరు విగ్నచరణ్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో గుండె వ్యాధులు వేగంగా పెరిగి మరణాలకు ప్రధాన కారణంగా మారాయన్నారు. ఎపి సుమారు 5-6 మంది పెద్దలు గుండె సమ స్యలు ఎదుర్కొంటున్నారని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. తీర ఆంధ్రలోని నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో వాల్వ్ సమస్యలు, బ్లాకేజీలు, ఇన్‌ఫెక్షన్ తర్వాత వచ్చే సమస్యలు గణనీ యంగా పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో గుండె సంబంధిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

డాక్టర్ విగ్నచరణ్

తుపాన్ బాధితులకు చేయూత

ప్రజాశక్తి-నెల్లూరు :దిత్వ తుఫాను ప్రభావంతో వైయస్సార్ నగర్ చిత్తు కాగితాలు ఏరుకొని జీవనం సాగించే కుటుంబాలు వర్షాలు వల్ల గుడిసెల్లోనికి నీరు చేరి జీవన ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని, వారికి ప్రభుత్వం ద్వారా బియ్యం, నిత్యవసర సరుకులు,తుఫాను పరిహారం ఇచ్చి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కొత్తూరు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో తుఫాను బాధి తులతో కలిసి సచివాలయం అధికారులను కలిసి వినతి పత్రం అందజేశారు. కొత్తూరు శాఖ కార్యదర్శి కండె కోటేశ్వరరావు సభ్యులు హమీద్ స్థానికులు బుడ్డయ్య చిన్నప్పయ్య వెంకటేశ్వర్లమ్మ అంజయ్య ఏడుకొండలు ఉన్నారు.

హోంగార్డుల సేవలు మరువలేనివి..

ప్రజాశక్తి-నెల్లూరు

సమాజంలో హోం గార్డు సేవలు మరువలేనివని ఎస్పి డాక్టరు అజిత వేజెండ్ల పేర్కొన్నారు. శనివారం 63వ హోం గార్డుల వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్పి పోలీసు వాయిద్యాల నడుమ గౌరవ వందనం స్వీకరించి, హోం గార్డులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులతో సమానంగా సేవలందిస్తున్న మీ దాతత్వం ప్రశంసనీయం అని తెలిపారు. హెూం గార్డుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. నీతి, నిజాయితీ, అంకితభావంతో పనిచేసి హెూం గార్డుల వ్యవస్థకు, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. నేడు హెూం గార్డులు పోలీసు శాఖకు వెన్నెముకలా నిలిచి శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, విపత్తుల సమయంలో విశేష సేవలందిస్తున్నారని అభినందించారు. పోలీసు యూనిఫాం ధరించడం గర్వకారణమని,సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏఎస్పి సిహెచ్ సౌజన్య, హెూం గార్డు డిఎస్పి వెంకటరమణ, నగర ఇన్‌చార్జి డిఎస్పి గిరిధర్‌రావు, రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీని వాసరావు, ఎస్‌బి డిఎస్పి శ్రీనివాసరావు, ఆర్ఐ హెూం గార్డు పౌల్ రాజ్, ఏఒ చంద్రమౌళీ ఉన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి అజిత వేజండ్ల

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై ఓ నందన్ కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణం పురసేవా విభాగం లో నూతన ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభించారు. ఇందులో మొదటి సర్వీస్ గా కమిషనర్ ఆధార్ సేవలు వినియోగిం చుకున్నారు.డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషగిరిరావు, రహంతు జానీ, నరేంద్ర వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఏర్పాటుకు ఆదేశం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ఆత్మకూరు బస్టాండ్ వద్ద నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను రాష్ట్ర పురపాలక పట్టణ అభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నగర కమిషనర్ నందన్ ,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డితో కలిసి పరిశీలించారు. మంత్రి స్పందిస్తూ పనులకు ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని... మోడరన్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా దివ్యాంగుల సంఘం నాయకులు ఆవుల నాగేంద్ర డిమాండ్ చేశారు. శనివారం జిల్లా దివ్యాంగ నాయకుల ఆధ్వర్యంలో నగరంలోని విఆర్ కళాశాల కూడలిలో ఉన్న డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 69 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిచారు.. గూడూరు వెంకట రమణయ్య, ధన్యాసి చిట్టి కుమార్, పోలిచర్ల కిషోర్, లీలా మోహన్, కందమూరి తదితరులు పాల్గొనడం జరిగింది.

బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకోని ఎస్సి,ఎస్టి, బిసి, మైనారిటీస్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డులోని రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులు అర్పించారు.తొలుత బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు మాట్లాడారు.

నెల్లూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -గుడ్లూరు : 69 వఅంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మూలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాల బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ముందన్నారు. పువ్వాడి వేణుగోపాల్ మేకపోతుల రాఘవయ్య గుడ్లూరు సర్పంచి పాలకుర్తి శంకర్ సహకార సొసైటీ అధ్యక్షులు డ్రామా వెంకటేశ్వర్లు ఇన్న మూరి ప్రమీల సుధాకర్ జలగం అశోక్ ఉన్నారు.

CHANGE OF SURNAME

I, SELLAH PONNALAGOO (Old Name), S/o. PONNALAGOO SELLAH, Resident of Door No.139,Lal Bahadhur Sastri Nagar, Kothuru, Nellore-524004, Andhra Pradesh, Hereby declare that I have changed my name to SELLAIAH PONNALAGAN (New Name) S/o. PONNALAGAN SELLAIAH and update my AADHAR/PAN CARD. My Correct Date of Birth is 05/06/1959. **SELLAIAH PONNALAGAN** (New Name) S/o. PONNALAGAN SELLAIAH (Date of Birth 05/06/1959).

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.

O.S.No. 425 / 2025

Union Bank of India,
Chinna Bazaar Branch,
Rep. by its **Branch Manager** - Plaintiff

Vs

Shaik Ayesha - Defendant

Notice

To,
Shaik Ayesha,
W/o **Shaik Manzoor,**
residing at D.No.20-9-73, Dycus Road, Kotamitta, Nellore, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-12-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the Principal District Judge : Nellore.

I.A.No. 603 / 2025

I.A.No. 927 / 2024

A.S.No. /

Amirisetty Seshamma - Petitioner / Appellant / 4th Defendant

Vs

1. Telikepalli Ramasubramanyam and 3 others - Respondents / Plaintiff . Defendants 1 to 3

Notice

To,
R2. Syed Ghouse Mohiddin, S/o Late **Riyaz,** R/o D.No. 11/390, Edgamitta, Santhapet, Nellore.
R3. Kasa Parameswari, D/o **Sudhakar,** R/o D.No. 11/129, Padmavathi Nilayam, Manganavari St, Santhapet, Nellore.
R4. Shaik Siraj, W/o **Masthan,** Back Side of Milk Dairy, Venkateswarapuram, Nellore.

పై నెంబరున పిటిషనరు/అప్పిలెంటు ఐ.ఎ.నెం.927/2024 అను పిటిషన్ను తే05-05-2025దిన కోర్టు వారు త్రోసివేసినందున, సదరు ఐ.ఎ.నెం.927/2024 ను రెస్టోర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే17-12-2025**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఆర్.ఎన్.సునీత
పిటిషనర్ / అప్పిలెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారతదేశ ఐక్యత, సమగ్రత, దేశ నిర్మాణంలో యువత పాత్ర ముఖ్యమని కావలి ఆర్‌డిఒ బి.పావని పేర్కొన్నారు. శనివారం మేర యువ భారత్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌డిఒ బి.పావని జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, నెహ్రూ సిఐ శ్రీనివాసులు, సిఐ గంగాధర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి నుండి ప్రారంభించారు. అక్కడ నుంచి దాదాపు 3 కిలోమీటర్ల మేర సర్దార్ 150 పాదయాత్రను నిర్వహించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు, యువత ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పావని జిల్లా యువజన అధికారి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ. పావని మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహనీయుల జీవితం ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమన్నారు. ఐక్యత, క్రమశిక్షణ, దేశాభిమానంతో ముందుకెళ్తే యువతే భారత భవిష్యత్తు అని అభిప్రాయపడ్డారు. ఈ తరహా కార్యక్రమాలు యువతలో సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందిస్తాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్ రైటింగ్‌లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శ్రీ స్వర్ణాంధ్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వాణిల శ్రీహరి ఆధ్వర్యంలో పట్టణంలోని కళాశాల విద్యార్థులు దాదాపు 700మంది విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం క్రిస్టియన్ పేట మెయిన్ లైన్‌లో కొనసాగుతున్న సంయుక్త నృత్య కళానిలయం చిన్నారులు నెల్లూరు పట్టణం నరుకూరులో సాంప్రదాయ కూచిపూడి కళక్షేత్రం నాట్య గురువు జి.ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నృత్యోత్సవంలో పాల్గొని నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు జి.ఖ్యాతి, హెచ్.మైత్రి సాయిశ్రీ, సుగాత్రిక, హన్సిక, రుత్విక, తనిష్క, రిషిక, నిహస్య, ఉజ్వల, వైష్ణవి, మహితల పేర్లు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడంతో పాటు నృత్య శిఖామణి అవార్డులను, జ్ఞాపికలను పొందారు. అదేవిధంగా సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు లిఖిత పేరు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడంతో పాటు నాట్యాలంకార శిరోమణి అవార్డును పొందారు. ఈ సందర్భంగా సంయుక్త నృత్య కళా నిలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మానస సంయుక్త సేవా సంస్థ సభ్యులు డాక్టర్ వి.వి.సుబ్బారావు, డాక్టర్ సిహెచ్ రవికాంత్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజిత్ బాబు, విశ్రాంత లెక్చరర్ ఎంఎస్ ప్రసాద రావు, విశ్రాంత బిసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, పాముల రాజా, నాట్యగురువు లిఖిత గంగపట్నం, సురేంద్ర పాల్గొని విద్యార్థులకు మెమెంటోలు, నృత్య శిఖామణి అవార్డులను, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌ను సంయుక్త సేవాసంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఉదయగిరి : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక కావలి రోడ్డు మలుపులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాసులు నివాసం చేరుకున్న మన్నేటి వెంకటరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ద్వారా మంజూరు చేయిస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రామయ్య లక్ష్మయ్య, అంకయ్య, గాజుల బాబు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

'విపిఆర్ నేత్ర' సేవలకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు విపిఆర్ నేత్ర బస్సు శిబిరంలో అందిస్తున్న సేవలపై ప్రజలు వారిని అభినందిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపిఆర్ దంపతులు అందిస్తున్న ఉచిత సేవలపై ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని మెట్టప్రాంత ప్రజలను గుర్తించి ఈ ఉచిత నేత్ర సేవలు అందించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో అందరికీ పరిమితమైన వారికి విపిఆర్ ఉచిత నేత్ర సేవలు, మందులు అద్దాలు ఓ వరంగా భావిస్తున్నారు. ఈ సేవలను శాసన సభ్యులు కాకర్ల సురేష్ కోరిక మేరకు అందించడంపై వారి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు రియాజ్, బిసి నాయకులు మట్ల రామయ్య, లక్ష్మయ్య, గాజుల బాబు, కొండ్రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక బస్టాండ్ సెంటర్ నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై ఎస్ఐ శ్రీనివాస రావు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవర్ సీటు బెల్ట్ ధరించాలన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు. మద్యం సేవించి వాహనం నడిపినా, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని ఆ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 350మంది విద్యార్థులకు సాహో ఫౌండేషన్ మర్రిపాడు వారి సహకారంతో ఇంగ్లీషు విషయ నిపుణులు ఉమామహేశ్వరరావుతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించబడ్డ ఇంగ్లీషు మెటీరియల్‌ను మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ని బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత, సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పదహం నాగేశ్వరావు మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయి అని, అత్యుత్తమ మార్కుల సాధన కోసం, విద్యార్థులు కష్టతరంగా భావించే ఇంగ్లీషు విషయానికి సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సులభంగా అర్థమయ్యే రీతిలో రూపొందించి మండలంలోని అందరు విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఎంఇఒలు తిరుపతయ్య, చంద్రశేఖర్, కదిరినాయుడు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, స్టడీ మెటీరియల్ రూపకర్త ఉమామహేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్, అన్నిపాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితులకు రెడ్‌క్రాస్ అండ

ప్రజాశక్తి-కావలి : అనుకోని విపత్తులు, ప్రకృతి వైపరీత్యాల బాధితులకు రెడ్‌క్రాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ విభాగం కన్వీనర్ జగిరెడ్డి మనోహర్ తెలిపారు. శుక్రవారం రాత్రి బుడంగుంట దళిత కాలనీ మాతమ్మ గుడి వీధికి చెందిన శేషారత్న సుగుణమ్మ పూరిల్లు అగ్నిప్రమాదంలో కాలిపోయింది. బాధితురాలిని ఉదయం రెడ్‌క్రాస్ సభ్యులు ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆమెకు తక్షణ సహాయంగా నూతన దుస్తుల కిట్, వంటపాత్రల సెట్, టార్పలిన్ పట్ట అందజేశారు. భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తమను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి, కావలి రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ కె.హరినారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి : మెప్మా మిషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘ పరిధిలోని రాజీవ్ నగర్, వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్లలో శనివారం ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్, ఈ-వైద్య ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 30సంవత్సరాల వయస్సు పైబడిన మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మెప్మా ద్వారా చాలా మంచి కార్యక్రమం జరుగుతుందన్నారు. దానిని 30 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా పి.బిలాల్ రాణి క్యాంపులను సందర్శించి, రోగులతో మాట్లాడి వారి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. కార్యక్రమంలో మెప్మా పి.డి. లీలారాణి, కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, మెప్మా హెల్త్ అండ్ న్యూట్రీషియన్, బి కాంతయ్య, సి.ఎం.ఒ. కొండయ్య, అరుణ, ప్రసన్న, ప్రతాప్, సునీత, హెచ్‌ఆర్‌పిలు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

కావలిలో 'బీద' సోదరుల దూకుడు..!

- రెవెన్యూ, పోలీసు అధికారులతో సమన్వయం - సేవా కార్యక్రమాలతో ముందుకు - మళ్లీ పూర్వ వైభవానికి శ్రీకారం

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

కావలి నియోజకవర్గంలో బీద సోదరులు స్పీడ్ పెంచినట్లు కనిపిస్తోంది. 2024 ఎన్నికల తరువాత ఇతర ప్రాంతాల్లో రాజకీయాలు చేయడంలో బిజీగా ఉన్న ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, కావలిలో అంటీఅంటనట్లు ఉన్న ఎంపి బీద మస్తాన్‌రావు తమ పట్టును నిలుపుకోడానికి సన్నాహాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది.. గతంలో బిఎంఆర్ ట్రస్ట్ పేరుతో అనేక కార్యక్రమాలు నియోజకవర్గంలో నిర్వహించారు.ఎన్నికల తరువాత నియోజకర్గంపై పెద్దగా దృష్టి పెట్టినట్లు కనిపించలేదు. ఇటీవల కావలిలో జరుగుతోన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమ నాయకులు, కార్యకర్తలను కాపాడుకోవడంతోపాటు, ప్రజల్లో మరింత విస్తృతంగా ఉండడానికి సేవా కార్యక్రమాలు స్పీడ్ పెంచారు. రెవెన్యూ, పోలీసు అధికారులతో పాటు, నియోజకవర్గంలో తమ పట్టు నిలుపుకోడానికి వ్యూహరచన చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఎంపి, ఎంఎల్‌సిలు తమ కున్న అధికారానికి పదునుపెట్టే పనిలో ఉన్నట్లు సమాచారం.

ఐజి త్రిపాఠిని కలిసి పోలీసు శాఖకు ఐదు బొలెరో వాహనాలు ప్రకటన

ఇటీవల ఇస్కపల్లిలో విద్యార్థులకు 500 సైకిళ్లు పంపిణీ చేసిన బీద సోదరులు

కావలి నియోజకవర్గంలో 30 సంవత్సరాల పైగా బీద సోదరులు మస్తాన్‌రావు, రవిచంద్ర తమ పట్టు నిలుపుకుంటున్నారు. ఎంఎల్ఎలు ఎవరైనా తమ గ్రూపునకు చెందిన నాయకులు, కార్యకర్తలకు తామున్నానంటూ రాజకీయాలు చేస్తున్నారు. 2024 ఎన్నికల వరకు బీద రవిచంద్ర హవాసాగింది.. 2019 ఎన్నికల తరువాత బీద మస్తాన్‌రావు వైసిపికి వెళ్లినా రవిచంద్ర ఇక్కడ పార్టీ నాయకుడిగా బలంగా తయారయ్యారు.తమ గ్రూపునకు చెందిన నేతలను అక్కడ కీలక బాధ్యతల్లో పెట్టి ఆయన రాష్ట్ర స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కీలకంగా వ్యవహరించారు. 2024 ఎన్నికల సమయంలో కావలి నుంచి రవిచంద్ర, లేదా ఆయన సతీమణి జ్యోతి ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో సామాజిక వర్గాల పరిస్థితుల్లో కావ్య కృష్ణారెడ్డికి ఇక్కడ అవకాశం రావడంతో ఎంఎల్ఎగా గెలిచిన విషయం తెలిసిందే. అందరూ కలిసి పని చేయడంతో కావలిలో టిడిపి మంచి మెజార్టీతో గెలిచింది. ఎన్నికల తరువాత బీద మస్తాన్‌రావు టిడిపి గూటికి వచ్చారు. రవిచంద్రను రాయలసీమ ఇన్‌ఛార్జ్‌గా నియమించడంతో కావలిపై పెద్దగా దృష్టి పెట్టలేదు. స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి తన గ్రూపును బలోపేతం చేసుకునే క్రమంలో బీద రవిచంద్రకు చెందిన నాయకులు, కార్యకర్తలను దూరం పెట్టారనే ప్రచారం ఉంది. అందులో భాగమే మాలేపాటి సుబ్బానాయుడు సంఘటన. అనేక సార్లు తనకు జరుగుతోన్న అవమానం రవిచంద్రకు చెప్పినా చేస్తాం.. చూద్దాం.. అంటూ ఆలస్యం చేశారనే ప్రచారం ఉంది. అటు తరువాత ఆయన మృతి చెందడంతో కావలి రాజకీయాలు వేడెక్కాయి. అప్పటి నుంచి ఎంఎల్ఎ, బీద సోదరుల గ్రూపులు ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం దృష్టికి ఈ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీద సోదరులు కావలి నియోజకవర్గంలో తమ పట్టు నిలుపుకోడానికి, తమ నాయకులు, కార్యకర్తలను కాపాడుకోడానికి సిద్ధమైనట్లు సమాచారం. ఇటీవల కాలంలో అధిష్టానం ఆదేశాలతో బీద రవిచంద్ర కావలి నియోజవర్గంపై ప్రత్యేక దృష్టిపెట్టు కనిపిస్తోంది. కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్‌పి అజితా వేజండ్లతోపాటు కావలి నియోజకవర్గంలోని అధికారులను సమన్వయం చేసుకొని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది.

సేవా కార్యక్రమాలతో దూకుడు..!

బిఎంఆర్ ట్రస్ట్ పేరుతో బీద సోదరులు కావలి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు కనిపిస్తోంది. స్థానిక ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి అధికారిక కార్యక్రమాల్లో వీరిని ఎక్కడా బాగస్వాములు చేయకపోవడంతో తాము సేవా కార్యక్రమాల ద్వార ప్రజల్లో మరింత పట్టు సాధిస్తున్నారు. ఇటీవల అల్లూరు మండలం, ఇస్కపల్లి ఉన్నత పాఠశాలలో బిఎంఆర్ ట్రస్ పేరుతో మస్తాన్‌రావు, బీద రవిచంద్ర సొంత నిధులతో 500 సైకిళ్లు పంపిణీ చేశారు. బీద రవిచంద్ర తాజాగా శనివారం గుంటూరులో డిఐజి శ్రీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని కలిశారు. ప్రజా శాంతి భద్రత అంశాలపై చర్చించారు. పోలీసుల అవసరాలు తెలుసుకున్న ఆయన ఎస్‌పి డాక్టర్ అజితా వేజెండ్లను కలిశారు. జిల్లాలో పోలీసు శాఖ అవసరాలు గుర్తించిన ఆయన తమ ట్రస్ట్ ద్వార ఐదు బొలెరో వాహనాలు ఇవ్వడానికి ముందుకొచ్చారు. వాటిని కావలి నియోజకవర్గంలోని అల్లూరు, బోగోలు, దగదర్తి, కావలి రూరల్, కావలి రూరల్ సర్కిల్‌కు ఉపయోగించనున్నారు. బిఎంఆర్ ట్రస్ట్‌కు ఎస్‌పి కృతజ్ఞతలు తెలిపింది. ఇవే కాకుండా ఈనెల 16న కావలి నియోజవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో బాగంగా ఉచిత కుట్టు శిక్షణ, కంప్యూటర్ శిక్షణ ప్రారంభించనున్నట్లు తెలిసింది. తమ ట్రస్ట్ ద్వార నియోజకవర్గంలో అన్ని వర్గాలకు విస్తృత సేవలు అందించడం ద్వార తమ మార్కు సేవలతోపాటు, రాజకీయాల్లో దూకుడు పెంచినట్లు కనిపిస్తోంది. ఇది టిడిపితోపాటు,తమ వ్యక్తిగత ఇమేజ్‌కు దోహద పడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అథ్లెటిక్ మీట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ స్థాయి అథ్లెటిక్ మీట్ పోటీలు శనివారం జవహర్ భారతి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ డి.ఆర్. క్రీడా ప్రాంగణంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి వివిధ డిగ్రీ కళాశాలల క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తొలి నుండి జవహర్ భారతి కళాశాల క్రీడలకు ఆటపట్టు అని, క్రీడలలో గెలుపు ఓటములు రెంటినీ స్వీకరించే క్రీడా స్ఫూర్తిని, సమభావనని క్రీడాకారులు అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్. వెంకట్రాయలు ప్రసంగిస్తూ జట్టులో నిబంధనలకు లోబడి, గెలుపు కోసం పోరాడే నైపుణ్యాలని, పోరాట పటిమని క్రీడలలో పాల్గొనడం వల్ల విద్యార్థులకు చదువుకునే దశ నుంచే అలవడతాయని తెలియ జేశారు. అథ్లెటిక్ మీట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వివిధ కళాశాలల నుండి విచ్చేసిన క్రీడాకారులందరూ తాము ఎంపిక చేసుకున్న పోటీలలో ఆసక్తిగా, ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎ.ప్రవీణ్ కుమార్ అథ్లెటిక్ మీట్ పురుషుల జట్లకు పరిశీలకులుగా, అలాగే సూళ్లూరుపేట డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.అమ్మాజీ స్త్రీల జట్లకు పరిశీలకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ డిగ్రీ కళాశాలల వ్యాయామ అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొని మొదటి రోజు విజయవంతం చేశారు. కాగా ఈ అథ్లెటిక్స్ పోటీలలో బాలికల విభాగంలో జెబి కళాశాల క్రీడాకారిణి అపర్ణ, బాలుర విభాగంలో అదే కళాశాలకు చెందిన క్రీడాకారుడు వికాస్ 15 పాయింట్లతో ఛాంపియన్ షిప్‌లు సాధించారు.

వరుస తుపాన్‌లతో రైతులకు నష్టం

ప్రజాశక్తి-నెల్లూరు : వరుస తుపాన్లు, వరదల కారణంగా రైతులు నష్టపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని, కూటమి ప్రభుత్వానికి వ్యవసాయమంపై నిర్లక్ష్యం కాగా సిఎం చంద్రబాబుకు రైతులంట ఏహ్యాభావమని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆక్షేపించారు. మొంథా తుపాను, తాజా దిత్వా తుపానుతో నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు పరిహారం, ఇన్‌పుట్ సబ్సిడీ ఏదీ ఇవ్వలేదని ఆయన విమర్శించారు. అధికార పార్టీ నేతలు వరద సాయాన్ని దొంగ బిల్లులు పెట్టి దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారే తప్ప, రైతులను ఆదుకోవాలన్న చిత్తశుద్ధి వారిలో లేదని నెల్లూరులో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దుయ్యబట్టారు.

పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు

ఆత్మకూరులో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరఫున ఘనంగా నివాళులర్పించామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. బడుగు, బలహీన వర్గాలతో సహా అన్నివర్గాల వారు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారంటే ఆయన రాసిన రాజ్యాంగ మేనని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్దనున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, రాష్ట్ర ఎస్‌సి సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు నందా ఓబులేసు, క్రిస్టియన్ మైనారిటిసెల్ అధ్యక్షులు నందవరం ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఆంద్రా సుబ్బారెడ్డి, తోడేటి సుబ్రహ్మణ్యం, ఇందూరు సురేంద్రరెడ్డి, బత్తిన నారాయణరెడ్డి, పాలేటి వెంగళరెడ్డి, కొండా చినవెంకటేశ్వర్లు, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు కల్పనా రెడ్డి, పట్టణ, రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పోలు వెంకటేశ్వర్లు, అశోక్, జిల్లా మున్సిపల్ విభాగ కార్యదర్శి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో.. ఆత్మకూరు పట్టణంలోని కుల వివక్షత పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజులు మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు పి.వెంకటయ్య, పూర్వ సిపిఎం టౌన్ కార్యదర్శి ఎం.నాగేంద్ర, మహేష్, ఎమ్‌డి సాలారుద్దీన్, జిలాని, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒంటేరు మల్లికార్జున, కొండయ్య, తదితరులు ఉన్నారు.

ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో.. ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు బడుగు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దళితుల ఆణిముత్యం అని వక్తలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన జలదంకిలో శనివారం శనివారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయ గిరి నియోజకవర్గం ఎస్‌సిసెల్ అధ్యక్షుడు ఒంగోలు రాఘవేంద్ర, ఆ పార్టీ సోషల్ మీడియా కోకన్వీనర్ నేలపాటి మహేంద్ర ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో అశోక్, చిన్నయ్య, రాఘవులు, శ్రీనివాసులు, బాబి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : సమసమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం కావలి పట్టణం ఏరియా హాస్పిటల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, చేవూరు కొండయ్య, దమ్ము దర్గాబాబు, వై.ఆది నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కావలి సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, మధు, ఎం.రాధాకృష్ణ, కే.జాన్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలేసి, ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.

కావలి వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కొమరి రాజు, కుందుర్తి కామయ్య, కనుమర్లపూడి వెంకట నారాయణ, మునీర్, పరుసు మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో..ావలి ట్రంక్ రోడ్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వారి వర్ధంతి సందర్భంగా కావలి జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, వీరమహిళలతో కలిసి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో గడే నాగార్జున, రుషికేశ్, ఆలా శ్రీనాథ్, గుడిపల్లి వెంకయ్య, సుధీర్, శ్రీను, వెంకయ్య, మురళి, అహ్మద్, వీరమహిళలు కందుల కవిత, కొప్పుల లక్ష్మీ, అక్కెరగుంట సాహితీ, హెలెన్, ఇంటూరి మాధవి, ఇంటూరి ప్రసన్న, ఎజ్జా లక్ష్మీ, ఇంటూరి మాధురి తదితరులు పాల్గొన్నారు. సాహితీ, హెలెన్, ఇంటూరి మాధవి, ఇంటూరి ప్రసన్న, ఎజ్జా లక్ష్మీ, ఇంటూరి మాధురి పాల్గొన్నారు.

కావలి మాలమహానాడు అధ్యక్షులు ఎల్లంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మేడికొండ సుకుమార్, మాల జెఎసి నాయకులు పూజలు జయప్రకాష్, సమత సైనిక్‌దళ్ అధ్యక్షులు రాజా సుందర్, కార్యదర్శి ఉదయ భాస్కర్, మాల జెఎసి విశ్రాంత నాయకులు బి.వి. నారాయణ, మారుపూడి మాచర్ల,ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-నెల్లూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్య దర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ అంబేద్కర్ పేరు వాడుకుంటూ రాజ్యాంగం వల్లే ఎన్నికై పదవులను అనుభవిస్తూ రాజ్యాంగానికి తూట్లు పొడవాలని చూస్తున్నారని విమర్శిం చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గంప సుధీర్, శ్రీపతి వెంకయ్య, తాటిపర్తి బాబు, తాటిపర్తి వెంకటేష్, పలిగల పెంచలయ్య, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ కాలేజీ తొలి స్నాతకోత్సవం

ప్రజాశక్తి - కావలి : కావలిలోని శ్రీ లక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో తొలి ఫిజియోథెరపీ స్నాతకోత్సవం వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కళాశాలకు విచ్చేసిన ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డికి విద్యార్థినీ విద్యార్థులు, పూర్ణకుంభంతో హారతులతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ సిద్ధివిఘ్నేశ్వర స్వామి పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి, ఆర్‌డిఒ వంశీకృష్ణ కలిసి జాతీయ గీతాన్ని ప్రారంభించడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎంఎల్ఎ చేతుల మీదుగా తొలి బ్యాచ్ ఫిజియోథెరపీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఎంఎల్ఎ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలిలో ఫిజియోథెరపీ కళాశాల స్థాపించి తొలి స్నాతకోత్సవాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను ఈ స్థాయికి తీసుకొచ్చిన యాజమాన్యానికి తల్లిదండ్రులకు అభినందనలు, కావలిలో అత్యుత్తమ ఫిజియోథెరపీ విద్య అందిస్తున్నారు. ఫిజియోథెరపీ సేవలకు ప్రస్తుత కాలంలో విపరీత మైన అవసరం ఉందని అభినందనలు తెలిపారు. కావలిలాంటి ప్రాంతంలో మొదటి వృత్తి విద్యా సంస్థను ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్నాతకోత్సవంలో పాల్గొన్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

'దిత్వా'తో రైతాంగానికి తీవ్రనష్టం

ప్రజాశక్తి-నెల్లూరు

వీక్షణం

దిత్వా తుపాన్ కారణంగా జిల్లాలో కురిసిన భారీ వర్షాలు రైతులకు తీవ్రంగా నష్టాన్ని చేకూర్చాయి. వాగులు పొంగి ప్రవహించడం, పలు ప్రాంతాలల్లో గండ్లు పడటంతో వర్షపు నీరు పంట పొలాల్లో నీటితో నిండిపోయాయి. నగర నియోజకవర్గం పరిధిలోని 53వ డివిజన్ ప్రాంతంలోని గాంధీగిరిజన కాలనీ వరద నీటితో మునిగిపోయింది. మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు మండలాల్లో పలు గ్రామాలు నీటిలో మునిగిపోయి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి. ఇక పోతే నగరంలోని అండర్ బ్రిడ్జీలు వరద నీటితో నిండిపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రజాధనం కోట్లాధి రూపాయలు ఖర్చు చేసి రామలింగాపురం అండర్ బ్రిడ్జి, మాగుంట లే అవుట్ ప్రాంతంలోని అండర్ బ్రిడ్జి అధునీకరణ పనులు చేసినప్పటికీ వరద నీరు నిలిపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. పంట కాలువలన్నీ ఆక్రమణలకు గురికావడం, కొన్ని పంట కాలువల్లో గుర్రపుడెక్కలతో నిండిపోవడంతో వరద నీరు ప్రవాహనికి తీవ్ర ఆటంకాలు తలెత్తుతున్నాయి. నగరంలో ఇటీవల కాలంలో గంజాయి మాఫియా అరాచకాలు ఎక్కు వైనా వాటిని అరికట్టడంలో పోలీసులు వైఫల్యం చెందుతు న్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పోలీసు వైఫల్యం కారణంగానే నగరంలో శాంతి భద్రతలు లోపిస్తున్నాయని, యువత గంజాయి సేవించి విచక్షణ కోల్పోయి చిన్న పాటి వివాదాల కారణంగా హత్యలకు పాల్పడుతున్నారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడం జైలుకు పంపడం, వారి బెయిల్ మీద రావడం, తిరిగి తమ అక్రమ వ్యాపారాలు యథేచ్ఛగా చేస్తుండటంతో నగరంలో శాంతి భద్రతలు క్షిణించి పోతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. గంజాయి ముఠా సభ్యులు నేరుగా పోలీసుపై దాడికి తెగబడుతున్నారంటే శాంతి భద్రతలు ఏ విధంగా ఉన్నాయో.. పరిస్థితి ఎంత వరకు దిగజారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. గంజాయి మాఫియా చేతిలో హతమైన ప్రజానాట్యమండలి నాయకుడు పెంచలయ్య మృతికి డిసెంబర్ 2వ తేదీన చేపట్టిన జిల్లావ్యాప్త బంద్ విజయవంతం అయింది. ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాసంఘాలు, వామపక్ష నాయకులు, అధికార, ప్రతిపక్ష పార్టీలు, ఇతర రాజకీయ పార్టీలకు సిపిఎం నాయకులు అభినందనలు తెలియజేశారు. కోవూరు నియోజకవర్గం, దామరమడుగు గ్రామంలో సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో ప్రజలు తమ స్వంత నిధులతో సిసిరోడ్డు నిర్మాణ పనులు చేసుకుంటుంటే టిడిపి నాయకులు అడ్డుకోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. ఈ సిసి రోడ్డు పనులు పూర్తి అయితే సిపిఎం పార్టీకి ఎక్కడ పేరు వస్తుందో, అతి త్వరలో జరగబోవు పంచాయతీ ఎన్నికల్లో ఎక్కడ ప్రభావం చూపిస్తుందో అన్న భయంతో అధికార పార్టీ నాయకులు ఈ అభివృద్ధి పనులకు అడ్డు తగులుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయన ఆశయాలను సాధించాలని యువతకు పిలుపునిస్తూ ప్రజాసంఘాలు, అధికార, ప్రతిపక్ష నాయకులు తెలియజేశారు.

కలిసికట్టుగా ముందుకు సాగాలి..

ప్రజాశక్తి - ఉదయగిరి

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

గ్రామాల అభివృద్ధికి పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని శాసన సభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు పంచాయతీల్లో నిర్వహించిన గ్రామ కమిటీ సమావేశాల్లో శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని గ్రామాల అభివద్ధి, పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు కలిసి కట్టుగా ముందుకు రావాలనే పిలుపుని చ్చారు. అభివృద్ధి పథంలో గ్రామాలు దూసుకెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. ముందుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయానికి నిస్వార్థంగా పనిచేసిన బూత్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులు, అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న నాయకులను ఎంఎల్ఎ స్వయంగా అభినందించారు. వారి సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీనిచ్చారు. గ్రామంలో నెలకొన్న భూ సమస్యలు, గ్రామంలో మౌలిక వసతులను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి అత్యంత వేగంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కావలిలో 154వ నేత్రదానం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం జెండావీధికి చెందిన కేతు సూర్య నారాయణ (58) శనివారం తెల్లవారుజామున మరణించారు. రెడ్‌క్రాస్ జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, సామాజిక కార్యకర్త దిరశాల శివశంకర్ రెడ్డిల ప్రేరణతో, కుమారుడు కేతు సతీష్ కుమార్ అంగీకారంతో అయన నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. ఆయన కార్నియాలను ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు. కుటుంబసభ్యులకు నేత్రదాన ప్రశంసాపత్రాన్ని అందచేసారు. నేత్రదాత కేతు సూర్యనారాయణ కుటుంబసభ్యులకు కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి అభినందనలు తెలిపారు. ఒకరి నేత్రదానంతో ఇద్దరు కార్నియా అందులకు చూపు కల్పించవచ్చని ఆమె తెలిపారు. నేత్రదానం కొరకు మరణించిన 4 గంటలలోగా రెడ్‌క్రాస్ లేదా అభయం సంస్థల కార్యాలయాలకు సమాచారమి స్తే కార్నియాలను సేకరిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

In The Court of The III Addl. District Judge : Nellore
A.S.No. 97 / 2023
T.Gurutheja Reddy - Appellant
Vs
1. T.Jayachandra Kumar Reddy @ J.K. Reddy & 6 others - Respondents
Notice
To,
R1. T.Jayachandra Kumar Reddy, @ J.K.Reddy, S/o Jayarami Reddy, Employee, and Landlord, residing at D.No. 25-3-794, Lakshmi Colony, 15th Line, Lakeview Colony, Nellore.
R3. Y.Padmalatha, W/o Sudhakar Reddy, residing at Flat No.301, 3rd Floor, S.S. Villa Aparment, Ramji Nagar, 7th Cross Road, Near Childrens Park, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో అప్పిలెంటు మీ మీద పై వారి కోర్టులో అప్పిలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పిలులో మీకు నోటీసు నిమిత్తం **తే22-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం 10.30 గం॥ లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
B.V. Sudheer Kumar, B.Com., L.L.B., Advocate,
23-598, Sagilavari Street, Fathekhanpet, Nellore, Cell: **9985556553**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 32 / 2025
State Bank of India, Nellore Town Branch, Rep. by its **Chief Manager** - Plaintiff
Vs
Lavanya Rajamannar - Defendant
Notice
To,
Lavanya Rajamannar, residing at #15-564, Vinayaka Hall, Trunk Road, Opp: Vinayaka Hall, Nellore, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్., వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore.
O.S.No. 422 / 2025
State Bank of India, Indukurpet Branch, Rep. by its **Branch Manager** - Plaintiff
Vs
Rudrakota Venugopal - Defendant
Notice
To,
Rudrakota Venugopal, S/o R.Krishnaiah, residing at Potlapudi Village, BC Colony, Thotapalli Gudur Mandal, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-12-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్., వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

ఆదరణ కేంద్రంలో విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండల పరిధిలోని ముంగమూరు భవానీ ఆదరణ ఎయిడ్స్ కేంద్రంలో కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి అతిథులుగా ఐ.సాయిప్రసాద్, ఎం.మాలకొండారెడ్డి హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ గతంలో లాగా భయంకరమైన వ్యాధి కాదని దానికి ప్రిలిమనరి స్టేజిలోనే డాక్టర్స్ పర్యవేక్షణలో మందులు తీసుకొని నివారించుకోవచ్చని, అక్కడ వారికి అందుచున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు తమకు న్యాయ సహాయం కావాలని, అంటే వారికి ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఆదరణ కేంద్రాన్ని నిర్వహించడం కూడా కష్టం అని నిర్వాహకులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవానిలకు అభినందనలు తెలిపారు. వారికి పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి మండల న్యాయ సేవాధికారిక చైర్మన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబరు, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబరు ఎం. మాలకొండారెడ్డి, పిఎల్వి సి.హెచ్. అశోక్, నిర్వాహకులు కె. సింహాద్రి - భవాని పాల్గొన్నారు.

కస్తూర్భా స్కూల్లో పిటిఎం 3.0

ప్రజాశక్తి-ఎఎస్‌పేట:మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 5వ తేదీ మెగా పేరెంట్స్ టీచర్స్ 3.0 సమావేశం ప్రిన్సిపాల్ బి శ్రీలక్ష్మమ్మ ఆధ్వర్యంలో మండల పరిషత్ అధ్యక్షురాలు బోయిళ్ళ పద్మజా రెడ్డి, ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ మహిళలకు కస్తూరిబా గాంధీ విద్యాలయం ఓ వరం లాంటిదని, పాఠశాలలో విద్యార్థుల యొక్క ప్రగతిని ఎప్పటికప్పుడు వారి వారి తల్లిదండ్రుల ఫోన్‌లో లీప్ యాప్ ద్వారా తెలియజేస్తామన్నారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆ దిశగా బోధన సిబ్బంది విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎంపిడిఒ ప్రసన్నకుమారి మాట్లాడుతూ ఇక్కడ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టం తో ఇక్కడ చేర్చారని, పిల్లలు వారి తల్లిదండ్రుల మరియు స్కూలు పేరు నిలబెట్టే విధంగా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆశా భావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ షకీలా, విద్యార్థుల తల్లిదండ్రులు, బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఇఒ అభినందలు

ప్రజాశక్తి-ఉదయగిరి: ఉపాధ్యాయులు హనీఫ్ టీం విజేతగా నిలవడంతో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఫైనల్ చివరి రోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో జరిగిన క్రికెట్‌ను ఆయన తిలకించి ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రికెట్ పోటీలో టీం నెంబర్ -1 హనీఫ్ టీం విజేతగా నిలవగా వారిని అభినందించి ఉపాధ్యాయులుగా ఉంటూ క్రీడలో రాణించడం సంతోషంగా ఉంద న్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్జంపల్లి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల 100రోజుల ప్రణాళికలో భాగంగా స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు జె.మాధవరావు, ఉపాధ్యాయులను అభినందించారు.

కుష్టు నివారణపై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలి

కుష్టువ్యాధి నివారణపై ప్రజలకున్న అపోహల గురించి అవగాహన కల్పించాలని టీబీ వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వల్లి సూచించారు. శనివారం ఆయన తోటపల్లిగూడూరు మండలం నరుకూరు ఆయుష్మాన్ ఆరోగ్యమం దిర్ ను సందర్శి ంచారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, సాయంత్రం జ్వరంతో బాధపడుతున్న 4.0 వారందరికి కూడా కఫామ్ పరీక్షలు చెయించాలని నిర్దేశించారు. అంతేకాకుండా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించాన్నారు. కుష్టు నివారణ వ్యాధి ప్రబలిన ప్రతి వ్యక్తిని గుర్తించి చికిత్సలు అందించాలని ఆదేశించారు. వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి ఇంటింటికీ వెళ్లి సర్వే చేపట్టాలన్నారు. సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలు ఉ న్న వారిని గుర్తిం చి వైద్య సౌకర్యాలు అందించాల న్నారు. కుష్టువ్యాధి లక్షణాలను ప్రా థమిక ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు అందిస్తే ఆరు మాసాల్లో పూర్తి గా నయమవుతుందన్నా రు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉ న్నవా రిని గుర్తించే కార్యక్రమంపై విస్తతం గా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన భాగంలో క్షేత్రస్థాయిలో నరుకూరు కింద ఉన్నా ఇందిరమ్మ కాలనీ, జానవారి పాలెంలో ఎన్సీడీ సీడీ 4.0 సర్వే ను, ఇంత ఆరోగ్య కార్యక్రమలను పరిశీలించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ జి విజయ్ కుమార్, నరుకూరు ఆరోగ్య సిబ్బంది సి.హెచ్.ఓ వి.లహరి, ఎఎన్ ఎండి ప్రశాంతి, ఆశా కార్యకర్త కె. విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

దిత్వా తుపాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు వరి విత్తనాలను ఉచితంగా సరఫరా చేయాలని సిపిఎం మండల కమిటీ డి మాండ్ చేసింది. శనివారం మండలంలో సిపిఎం, రైతు సంఘం మండల కార్యదర్శి చింతా రావు సుబ్బయ్య, అధ్యక్షులు మోచర్ల రాధయ్యలు భారీ వర్షాలకు మునిగిన నార్లు, నారు మడులనుపరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బండి శౌరీ, మారుబోయిన రాజాలు మాట్లాడుతూ దిత్వా తుపాన్ జిల్లాను అతలాకుతలం చేసిందనన్నారు. ఐదు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని అన్ని ప్రాంతాలు తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. ఈ క్రమంలో మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు సముద్రాన్ని తలపిస్తున్నాయని పేర్కొన్నారు. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుం డటంతో నారుమడులు, వరినాట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని చెప్పారు. నేటికీ వందల ఎకరాలు మునకలో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ అధికారులు సత్వరం మునక ప్రాంతాల్లో పర్యటించి నష్టాలను అంచనా వేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు సరఫరా చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం ప్రతిని ధులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కోవూరు: జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బీటెక్ విద్యార్థులు, తమిళనాడు రాష్ట్రంలోని శ్రీపెరంబూర్‌లోని ఇండో ఎంఐఎం సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో మెరిసి, మొత్తం 64 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయంను కళాశాల సెక్రటరీ ఎన్ సుధాకర్ రెడ్డి పత్రికా ప్రకటనలో వెల్లడించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి సుబ్బారావు మాట్లాడుతూ, తమ కళాశాల విద్యార్థులు కోర్ రంగ ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వకారణమని, సాంకేతిక విద్యతో పాటు ఉపాధి అవకాశాల కోసం కళాశాల నిరం తరం కృషి చేస్తుందని తెలిపారు.డిప్లమా ప్లేస్మెంట్ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రాంగణ ఎంపికలు కఠినంగా జరుగుతున్న సమయంలో 64 మంది విద్యార్థులు కోర్ రంగంలో ఉద్యోగాలు సాధించడం సంతోషించదగిన అంశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రావణ్ కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎం మహేంద్ర బాబు, అడ్మిషన్స్ డీన్ డాక్టర్ టి ఎన్ వి ఎల్ ఎన్ కుమార్, ఇతర డీన్లు, విభాగాధిపతులు, ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్లు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

స్థానిక విఆర్ సి సెంటర్ లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, శనివారం పలువురు ప్రముఖులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకట రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావులలో ఒకరు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలకు, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.కార్యక్రమంలో నాయకులు నంబూరి గణేష్, పైడి సురేష్, విశ్రాంత ఉద్యోగి పెంచలయ్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం పలువురు నివాళులర్పించారు. బోగోలు బజారు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు కావలి ఎఎంసి డైరెక్టర్ ఎల్.సుధీర్ బాబు, తెలుగు తమ్ముళ్లు బోగిరి ప్రభాకర్, డి ఫిలిప్ పుచ్చకాయల రమేష్, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఎం పిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ సుబ్రమణ్యం సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. న్యాయవాది బోగోలు కూడలిలోని దాదా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి న్యాయ వాదులు వెంకటరమణ య్య జొన్నాడ విజయ్ కుమార్, ఆదిత్య కుమార్‌లు పూలమాలవేసి నివాళులర్పించారు. వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో వైసిపి నేతలు మేకల శ్రీనివాసులు ఓకే సుందర్ రాజ్, కళ్యాణ్ సాల్మన్ రాజ్, పత్రి అంకుల్ అయ్యా, బర్నాడ్ తోటపల్లి సాగర్, రమేష్ రెడ్డి, రాజన్న, రసూల్, వెంకయ్య, కుందుర్తి శ్రీను, కిరణ్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్వనాథరావుపేట జెడ్‌పి హెచ్‌ఎస్ స్కూల్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ ఆధ్వర్యంలో నివాళులర్పించార్తు, ఆధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

అంబేద్కర్ పూర్ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కోవూరు చర్చి రోడ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించారు.అనంతరం కోవూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టి. లవకుమార్, పి. జయప్రకాశ్, ఎన్. శ్రీనివాసులు, పి. జాన్సన్, టి. మాధవరావు, టి. మస్తానయ్య, వి. శ్రీనివాస్ బాబు, సింహాద్రి, నాని, అమర్ రాజేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఇందిరానగర్ కాలనీ సమీపంలోని మహనీయులకు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నాయకులు బకీరు జాషువా, బెజవాడ బాలగురవయ్య, గడ్డం రాజా, కంచుపాటి సురేష్, నపెర్ల మరియదాస్, కన్నెమరకల పెంచలయ్య, నల్లిపోగు హజరత్, ఇత్తడి రమణయ్య, బహుజనులు నాగేంద్ర మెకానిక్, అశోక్, బిసి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : విద్యుత్ శాఖ జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు మండలంలోని వరిగొండ హై స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ ప్రభుత్వ విద్యారంగ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కరెంట్ ఆఫీస్‌లో క్విజ్ పోటీలు నెల్లూరు రూరల్ డివిజన్ లెవలలో జరిగిన ఈ క్విజ్ పోటీలలో వరిగొండ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవ్వడం జరిగింది."ఎనర్జీ కన్జర్వేషన్ "అనే అంశంపై టీపీ గూడూరు మండల స్థాయిలో ఎంపికై, డివిజన్ స్థాయిలో 9వ తరగతి విద్యార్థులు దాత్రిశ్రీ పల్లవి మోక్షిత, రూప శ్రీ, మహిధర్ లు అత్యంత ప్రతిభను ప్రదర్శించారు. విద్యుత్తుని ఆదా చేయడం, భవిష్యత్తులో సోలార్ ఎనర్జీ ఉపయోగాన్ని గుర్తించడం, మొదలు అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొనుటకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు శాఖ వారు, విద్యాశాఖ వారు సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి సన్నపురెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రబాబు, గైడ్ టీచర్ (బ యాలజీ) శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను అభినందించి, బహుమతులను అందజేశారు. భవిష్యత్తులో మరెన్నో అత్యున్నత స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు.

మాట్లాడుతున్న సాధికారిత అధికారి లక్ష్మమ్మ

స్పోకెన్ ఇంగ్లీషు తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం: :జిల్లాలోని బీసీ కాలేజీ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభించామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి పి.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అనుమతితో ఈ తరగతులు ప్రారంభించామన్నారు. ఇది మన జిల్లాలో మాత్రమే తీసుకురాబడిన నూతన కార్యక్రమం అని చెప్పారు. నెల్లూరు టౌన్ లో ఉన్నటువంటి విద్యార్థులకు ఏపీ బీసీ స్టడీ సర్కిల్ నందు ప్రారంభించామన్నారు. ఆత్మకూరు లో ఉన్నటువంటి విద్యార్థులకు స్థానిక జడ్పీ హైస్కూల్ నందు ఏర్పాటు చేశారన్నారు. కావాలి కాలేజీ బాలికల వసతి గృహంలో రెండు నెలలపాటు ప్రతిరోజు ఉదయం ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య నిర్వహించబడుతుందని చెప్పారు. వివిధ పరీక్షలకు సన్నద్ధం కావడానికి విద్యార్థిని, విద్యార్థులు ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి మరియు విద్యా ఉపాధి అవకాశాలకు దోహదపడడానికి ఈ కార్యక్రమం తీసుకొచ్చామని చెప్పారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: కొత్తూరు జెడ్‌పి హైస్కూల్‌లోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అదనపు ప్రాజెక్టు అధికారి దగ్గినబోయిన వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జిల్లాలో రెండు సైకో థెరపీస్టులు సేవలు అందిస్తున్నారని, ఇకపై సైకో థెరపీస్టులు వారానికి ఏడురోజులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఐఇ కోఆర్డినేటర్ ప్రసాద్ ఈ సంవత్సరం అన్ని అలవెన్సులు విద్యార్థుల ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. ఎంఇఒ సునీల్‌కుమార్ సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున గత సంవత్సరం పిఎం 1 కింద తొమ్మిది మంది సిడబ్ల్యుఎస్ఎన్ విద్యార్థులకు రూ.3,000 చొప్పున అందజేసినట్టు పేర్కొన్నారు. ్లో గెలిచిన పిల్లలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో రాంప్రసాద్, చంద్రమౌళి పాల్గొన్నారు.